ప్రజాశక్తి

శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 8 పేజీలు


ప్రకాశం


బాపట్ల





ఒంగోలులో సిపిఎం జిల్లా కార్యాలయంలో సీతారాం ఏచూరికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



2009లో సిపిఎం సంతనూతలపాడు అభ్యర్థి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం చేసేందుకు వచ్చిన సీతారాం ఏచూరి (ఫైల్)

పోరాట యోధుడు 'ఏచూరి'

- ఢిల్లీలో కన్నుమూసిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి
- ప్రకాశం జిల్లాతో ప్రత్యేక అనుబంధం
- సిపిఎం జిల్లా కమిటీ ఘన నివాళి..
- నేడు జిల్లావ్యాప్తంగా సంతాప సభలు

▲ 5లో

వరదల కారణంగా

రూ.1,085 కోట్ల నష్టం

- నష్టం లెక్కలు తేల్చిన జిల్లా అధికారులు
- జిల్లాలో పర్యటించిన కేంద్ర బృందం
- కేంద్రం ఇచ్చే సాయంపైనే ఆశలు
- 24 లంక గ్రామాలు జలమయం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఊహించని రీతిలో వచ్చిన వరదలు బాపట్ల జిల్లాకు తీవ్ర-నష్టాన్ని మిగిల్చాయి. ప్రకాశం బ్యారేజీ నిర్మించిన తర్వాత మొదటిసారి కృష్ణానది నుంచి 11.44 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు ప్రవహించడంతో దీని ప్రభావం మొత్తం జిల్లాపైనే పడింది. వరదల కారణంగా జిల్లాలోని 24 లంక గ్రామాలు జలమయమయ్యాయి. 30 వేల మంది ప్రజలు వరద బాధితులయ్యారు. వ్యవసాయ, ఉద్యాన వన పంటలకు భారీగా ▶ 3లో



వరద కారణంగా ఉరకెత్తి మాడిపోయిన పసుపు పంట

అలుగులో ఆక్రమణలు.!

- రేకులషెడ్లు నిర్మించిన అక్రమార్కులు
- ఆక్రమణలు కొనసాగితే నీరు చెరువు నుండి బయటకు పోవడం కష్టమే.!

ప్రజాశక్తి-మార్కాపురం



అలుగు ఆక్రమించి.. నిర్మించిన రేకులషెడ్డు

ఇటీవల వరదలతో విజయవాడలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ప్రాణ నష్టంతో పాటు అపార ఆస్తినష్టం సంభవించింది. అందుకు కారణం... బుడమేరు పరివాహక ప్రాంతం ఆక్రమణలతో మూసుకుపోవడమేనని ప్రభుత్వం గుర్తించింది! అదే తరహాలో మార్కాపురంలోనూ నీటి పరివాహ ప్రాంతాల్లో ఆక్రమణలు కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో మార్కాపురం చెరువు ఉంది. దాని అలుగు జాతీయ రహదారి-565 ఆనుకుని ఉంది. పలకల పారిశ్రామికవాడ వద్ద 'వై.జంక్షన్' అలుగుకు సంబంధించి కొంత భూబాగాన్ని జలవనరుల శాఖ కేటాయించింది. మార్కాపురం చెరువు అధిక వర్షాల సమయంలో అలుగు పారిన సందర్భాల్లో అక్కడంతా జలమయం అవుతుంది. ప్రస్తుతం ఆ ప్రాంతం ఖరీదైనదిగా మారింది. కొందరు పలుకుబడి కలిగిన వ్యక్తులు అక్కడ స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్లు నిర్మించారు. ఆ తరువాత వాటిని చిరు వ్యాపారులకు అద్దెలకు ఇవ్వడం జరిగింది. ఇలా ఒకరి తరువాత ఒకరు ఆక్రమణలతో అలుగు ప్రాంతం మాయం కాబోతోంది. అదే జరిగిందంటే అలుగు నీరు చెరువు నుండి బయటకు పోయేది కష్టమే. చెరువు పూర్తి స్థాయిలో నిండిందంటే చెరువు కట్ట తెగడమే తరువాయి. ఆ తరువాత ఆయకట్టు ఆనుకుని ఉన్న మార్కాపురం పట్టణంలో కొంత భాగం, సమీపంలోని బోడపాడు, రాజుపాలెం, నాయుడుపల్లె, పెద్ద యాచవరం తదితర గ్రామాల్లోకి నీరు చేరు ప్రమాదం లేకపోలేదు. ఇది ప్రమాదమని తెలిసినా జలవనరుల శాఖ కళ్ళు మూసుకుంది. జాతీయ రహదారి ఆనుకుని ఆక్రమణలు జరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. చెరువు అంతా ఆక్రమించిన తమకేమి అన్నట్లుగా ఆ శాఖ నిద్రమత్తులో జారుకుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..



మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి


కృష్ణానది వరద విపత్తు

ప్రకృతి వైపరీత్యమే.!

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కృష్ణా నది వరద విపత్తును ప్రకతి వైపరీత్యమన్ని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. వరద విపత్తు బాపట్ల జిల్లాను తీవ్ర నష్టానికి గురిచేసిందన్నారు. ముఖ్యంగా జిల్లాలోని రైతులకు అపార నష్టం వాటిలిందన్నారు. ఆర్థిక ప్రగతిలో భాగస్వామ్యం అవుతున్న బ్యాంకర్లు విపత్తు సమయంలోనూ తమ వంతు సహాయం అందించాలన్నారు. రైతులను ఆదుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు ప్రకారం పనిచేయాలన్నారు. జిల్లాలో 1.81 లక్షల ఎకరాలు సాగవుతుండగా, 86 వేల ఎకరాలలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలోని రైతులకు ▶ 3లో



ఫొటోలు అప్‌లోడ్ చేయాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం : మండల పరిధిలోని వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ప్రతి సోమ, గురువారాల్లో ప్రభుత్వ పాఠశాలల్లోని టాయిలెట్‌లను పరిశీలించి శానిటేషన్ ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఎంపిడిఒ వైవి. నాగేశ్వర ప్రసాద్ గురువారం తెలిపారు. నిర్లక్ష్యం చేసిన వారిపై క్రమ శిక్షణా చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ఫొటోలు అప్‌లోడ్ చేసి మండలాన్ని ముందజలో ఉంచాలని కోరారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కోటానాయక్ మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇంకా బాల్య వివాహాలు జరగడం చాలా బాధాకరమన్నారు. . ఈ కార్యక్రమంలో సర్పంచి బోడా శ్రీశైలపతి నాయుడు, సార్డ్స్ ఎపిఎం మందా మరియబాబు, విటిడిఎ ప్రెసిడెంట్ చెవుల అంజయ్య, అంగన్‌వాడీ కార్యకర్త జ్యోతి, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, సిబ్బంది చిన్నబాబు, యేసేబు పాల్గొన్నారు.

స్వచ్ఛతహీ సేవ యాక్షన్ ప్లాన్ సిద్ధం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధర్యంలో స్వచ్ఛతహీ సేవ 2024 ప్రోగ్రాంకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు ఎంపిడిఒ వైవి. నాగేశ్వర ప్రసాద్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత భాగిదారిలో భాగంగా మాస్ పబ్లిక్ ఈవెంట్స్, ర్యాలీస్, వర్క్ షాపులు, క్విజ్‌లు, గ్రామ సభలు, స్వచ్ఛత ప్రతిజ్ఞలు, కల్చరల్ ప్రోగ్రామ్స్, స్వచ్ఛత ఫుడ్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సంపూర్ణ స్వచ్ఛతలో భాగంగా మాస్ క్లీనింగ్ యాక్టివిటీస్, సిటియూ క్లీన్లినెస్ టార్గెట్ యూనిట్స్ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. సఫాయిమిత్ర సురక్షలో భాగంగా మెడికల్ టెస్టులు, వైద్య శిబిరాలు, శానిటేషన్ కిట్లు, వెల్ఫేర్ స్కీములు అందజేయనున్నట్లు చెప్పారు. వీటన్నింటిని ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసి అక్టోబర్ ఒకటో తేదిలోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2న స్వచ్ఛత హీ సేవ 2024 వెబ్ సైట్‌లో క్లోజ్ చేయాలన్నారు. మండలంలోని అన్ని పంచాయితీల్లో ఒక్కో పంచాయతీకి కనీసం ఒక సిటియును పూర్తి రూపాంతరం అయ్యేటట్లుగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్ : జడ్జి

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి కోర్టు ప్రాంగణంలో ఈనెల 14న జాతీయ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కె. భరత్ చంద్ర తెలిపారు. రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి పోలీసులు చొరవ చూపాలన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించి, ఎక్కువ కేసులు రాజీ చేసుకొనేలా కృషి చేయాలన్నారు.లోక్ అదాలత్‌లో కేసు రాజీ అయితే ఇరు పక్షాలు గెలిచినట్లేనేని ఆయన తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని



మాట్లాడుతున్న జడ్జి

ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO 12/2022

కాటంరెడ్డి రమేష్ రెడ్డి వగైరా ...వాదులు

వర్సెస్

గోనుగుంట్ల రామాంజనేయులు వగైరా ...ప్రతివాదులు

To
D2)
దొడ్లో విమల, భర్త నరహరి R/o లక్ష్మీ టవర్స్, భాగ్యనగర్,ప్రకాశం జిల్లా.

పై నెంబరు OS NO 12/2022 దావా లో 2 వ ప్రతివాదివైన నీకు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా పై నెంబరు దావా లో నీ హాజరు నిమిత్తం తేదీ 25.09.2024న వాయిదా కలదు కనుక ఆరోజు అనగా తేదీ 25.09.2024న ఉదయం గం 10.30 నిమిషాల పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై నీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లెని యెడల పై దావాను నీ పరోక్షమున తీర్మానించెదరు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పెండ్యాల శివహరి
అడ్వకేట్, ఒంగోలు

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినది

ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం గాయం వారి పల్లి గ్రామానికి చెందిన గందూరి సుదర్శన్ రావు తండ్రి బాల చెన్నయ్య కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ గాయంవారి పల్లి నుండి కనిగిరికి ఆటోలో వస్తుండగా కనిగిరి బస్టాండ్ వద్ద కవరు పడిపోయినది. డాక్యుమెంట్ నెంబర్ 5699/2023 దాని హద్దులు.

తూర్పు: కంది మరియమ్మ గారి స్థలం
దక్షిణం: చర్చి వారి స్థలం
పడమర: దారి
ఉత్తరం: గాయం రామకృష్ణారెడ్డి భూమి

ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

గందూరి సుదర్శన్ రావు,
తండ్రి: బాల చెన్నయ్య,
గాయం వారి పల్లి,
హనుమంతునిపాడు (మండలం)
ప్రకాశం జిల్లా
సెల్:8897601920

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో..

A.S 13/2024, I.A 99/2024

మందలపు హరిబాబు .....పిటిషనర్/అప్పిలెంట్

And

మందలపు శివ ప్రసాద్ మరియు వగైరాలు .... రెస్పాండెంట్లు

To,
R3) మందలపు ప్రభావతి w/o లేట్ నాగేశ్వరరావు, R/o సుధావారిపల్లి గ్రామం, పర్చూరు, జెసిజెసి.
R4) రావెళ్ల సరోజిని w/o మల్లికార్జునరావు, R/o సుధావారిపల్లి గ్రామం, పర్చూరు, జెసిజెసి.

పై నెం. వారసుల పిటిషన్ లో మీకు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీకు పై నెంబరు దావా వ్యవహారం తెలిసి కూడా నోటీసులు తీసుకోనందున ఈ పేపర్ నోటీసు ద్వారా శ్రీ పైకోర్టు వారి ఎదుట ది. 20-09-2024వ తేదీన ఉదయం 10:30 ని.లకు మీరు శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానించబడును.

ఇట్లు.
పి.పాండురంగారావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

పాస్ పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం నాగిరెడ్డిపల్లి కి చెందిన మద్దాల మాలకొండయ్య కుమారుడు మద్దాల బాలాజీ కి చెందిన H 1799839 నెంబరు గల ఒరిజినల్ పాస్పోర్ట్ కనిగిరిలో ఆటోలో వెళుతుండగా పోయినది. ఎవరికైనను దొరికినచో కింది చిరునామాకు తెలియపరచగలరు.

ఇట్లు
మద్దాల బాలాజీ
తండ్రి మాల కొండయ్య
2-68, నాగిరెడ్డిపల్లి
వెలిగండ్ల మండలం
ప్రకాశం జిల్లా, ఏపీ, 523223
మొబైల్ నెంబర్ 9703273129

మహారాజశ్రీ గౌరవ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు పొదిలి

IA NO 317/2023
In
OS NO 209/2022

మద్దిరాల ఆదినారాయణ ...వాది

మరియు

మద్దిరాల పెద్ద సుబ్బారాయుడు మరియు ఇతరులు ...ప్రతివాదులు

To
మద్దిరాల వీరాంజనేయులు,
తండ్రి మద్దిరాల బ్రహ్మయ్య,
వయస్సు 30 సంవత్సరాలు, హిందూ,
గార్ల పేట గ్రామం, మర్రిపూడి మండలం,
ప్రకాశం జిల్లా.

పై తెలిపిన దావాను మద్దిరాల ఆదినారాయణ వాటా ఆస్తి కొరకు పొదిలి కోర్టు నందు ప్రతివాదులపై వేసి ఉన్నారు. అదే దావా లో వాది మిమ్ములను కూడా ప్రతివాదులుగా చేర్చవలెనని IA NO 317/2023 నూ దాఖలు చేయగా కోర్టు నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ చేరనందున కోర్టు వారు పేపరు పబ్లికేషన్ కు ఆర్డర్ వేసియున్నారు కేసు వాయిదా తేదీ 19/09/2024 వేసి యున్నారు కావున మీరు ఆరోజు ఉదయం 10.30 నిమిషాలకి పై కోర్టు నందు పై కేసులో స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు కాగలరు లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడును

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
R. కేశవరావు
అడ్వకేట్ ఒంగోలు

ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA NO 44/2022
IN
OS NO 12/2022

కాటంరెడ్డి రమేష్ రెడ్డి వగైరా ...పిటిషనర్స్

వర్సెస్

గోనుగుంట్ల రామాంజనేయులు వగైరా ...రెస్పాండెంట్స్

To
R2)
దొడ్లో విమల, భర్త నరహరి, R/o లక్ష్మీ టవర్స్, భాగ్యనగర్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్ లో 2 రెస్పాండెంట్ వైన నీకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషన్ లో నీ హాజరునిమిత్తం తేదీ 25.09.2024న వాయిదా కలదు కనుక ఆరోజు అనగా తేదీ 25.09.2024న ఉదయం గం 10.30 నిమిషాల పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లెని యెడల పై పిటిషన్ ను మీ పరోక్షమున తీర్మానించెదరు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పెండ్యాల శివహరి
పిటిషన్ తరపు అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

A.S.No. 48/2024

కాసినేని ఏడుకొండలు ... అప్పిలెంట్

Vs

1) అడపాల చిన్న రోశమ్మ, 2) అడపాల శ్రీవల్లి,
3) అడపాల నాగేశ్వరరావు ....ప్రతివాదులు

To:
1) అడపాల శ్రీవల్లి W/o నాగేశ్వరరావు, నివాసము డోర్ నెం. 1-73బి, మెయిన్ బజార్, చౌడమ్మ గుడి దగ్గర, పడమర వీరాయపాలెం, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా.
2) అడపాల నాగేశ్వరరావు S/o నాగయ్య, నివాసము డోర్ నెం. 1-73బి, మెయిన్ బజార్, చౌడమ్మ గుడి దగ్గర, పడమర వీరాయపాలెం, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అప్పీలు దావా మీ మీద దాఖలు చేసియున్నాము. సదరు అప్పీలులో శ్రీ కోర్టు వారు మీకు పలుమార్లు సమన్లు పంపగా, మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోనందున, శ్రీకోర్టువారు మీకు ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారీ చేసినందున ది.27-09-2024 వ తేదీ ఉదయం 10:30 ని.లకు, మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కోవలసినది. లేనియెడల, మీ పరోక్షమందు, చట్ట ప్రకారము తీర్మానము చేయబడునని ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.

వాయిదా : 27-09-2024

శ్రీ కె.సీతారామాంజనేయులు,
శ్రీ బి. గోపిరాజు,
అప్పిలెంట్ తరుపు అడ్వకేట్స్ నరసరావుపేట.
సెల్ నెం. 9390511530.

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 685/2023
IN
O.S.NO: 13/2013

Between :

తాటి సుప్రజ ...Petitioner / plaintiff

And

1) తాటి పెద్దబ్బాయి & 9 అదర్స్ ...Respondents / Defendants

To
ధూళిపాళ్ల వెంకటరమణ
w/o వెంకటేశ్వర్లు, **R/o** తాటివారిపాలెం (గ్రామం), మార్టూరు (మండలం), బాపట్ల (జిల్లా)
అద్దంకి DMC.

పై నంబర్ పిటిషన్‌లో పైకోర్టు వారు మీకు ఎన్ని సార్లు పిటిషన్ నోటీసులు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు ఈ పిటిషన్ నోటీసులు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది: 17-10-2024 దిన ఉదయం గం॥ 10.30 ని॥ లకు పై కోర్టు వారు ఎదుట మీరుగానీ, మీ తరపు వకీలు గానీ హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని తెలుసుకునేది.

వాయిదా తేది 17-9-24

అద్దంకి **ఇట్లు**
తేది 12.9.24 **అడుసుమల్లి నాగార్జున రావు**
పిటీషన్ తరుపు న్యాయవాది,
అద్దంకి

ఒంగోలు 1 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.417/2023

స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, టవును బ్రాంచ్, ఒంగోలు ...వాది

వర్సెస్

బొమ్ము హేమంత్ ...ప్రతివాది

To
బొమ్ము హేమంత్,
S/O మాలకొండయ్య, R/o D.No.5-47,
వెంకటేశ్వర నగర్, ప్రతిభ జూనియర్ కాలేజీ ఎదురు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా,

వాది దావా పరిహారములు రాబట్టుకొను నిమిత్తం మీపై పై నంబరున దావా చేయగా నోటీసు నిమిత్తం తేది: 4.10.2024 ఉదయం గంటల 10:30 నిమిషాలకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

ఒంగోలు,
తేది 10.9.2024. **ఇట్లు**
ముదివర్తి రాఘవ రావు,
పెళ్లూరి వసుంధర,
అడ్వొకేట్స్,
సీతారాంపురం, ఒంగోలు.
సెల్ 9490952792

లింకు డాక్యుమెంట్లు పోయినవి

బాపట్ల జిల్లా అద్దంకి మండలం అద్దంకి గ్రామానికి చెందిన బల్లగిరి అరుణకుమారి భర్త చంద్రశేఖరరావు అను నేను ఉత్తర అద్దంకి గ్రామ పరిధిలోని స.నెం. 977/1ఎ లో మూడు సెంట్లు స్థలమును 2006 ఫిబ్రవరి న అద్దంకి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాను. అయితే సదరు భూమికి చెందిన లింక్ డాక్యుమెంట్లు 146/1981 మరియు 209/1988 లను 6/9/24 న జిరాక్స్ తీయించుకునే నిమిత్తం ఇంటి నుండి బజారు కు బైక్ పై తీసుకెళు తుండగా మార్గ మధ్యలో జారిపోయినవి. దొరికిన వారు దిగువ చిరునామా కు తెలియజేయగలరు.

బల్లగిరి అరుణకుమారి
భర్త చంద్రశేఖరరావు
అభ్యుదయ నగర్, అద్దంకి
సెల్ :9949060526

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 12/2022

సిండికేటు బ్యాంకు గిద్దలూరు బ్రాంచి
ప్రస్తుతం కెనరా బ్యాంకు గిద్దలూరు బ్రాంచి
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్
గిద్దలూరు గ్రామం ...వాది

వర్సస్

1. అల్లం వెంకటలక్ష్మి
2. పార్శ రంగనాయకులు ...ప్రతివాదులు

టు,
ప్రతివాదుల చిరునామా :
D1) అల్లం వెంకటలక్ష్మి భర్త వెంకటరంగయ్య, డోర్ నెం 1-2-13/6బి, కోటగడ్డ వీధి, గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
D2) పార్శ రంగనాయకులు తండ్రి రంగయ్య, ఎల్ఐసి ఏజెంట్, డోర్ నెం 1-2-13/6ఎ, కోటగడ్డ వీధి, గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది మీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 13-09-24 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు
వాయిదా తేదీ: 11-09-2024 **ఇట్లు**
పిడతల రాజశేఖర్ రెడ్డి,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం: 9948897433

నోటీసు

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P NO 8/2019

బిట్వీన్ :
పిన్నక సుధీర్ బాబు మరియొకరు ...పిటిషర్లు / బాకీదారులు

VS

పాపన బోయిన అంజమ్మ వగైరాలు ...రెస్పాండెంట్లు

To.
R10) జి.వి సుబ్బారావు తండ్రి వెంకయ్య, ప్రొప్రయిటర్ జి.వి.ఎస్ చిట్స్ R/o బి. ఎం. ఆర్ టవర్స్, ఫ్లాట్ నెంబర్-202, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా, ఒంగోలు డి ఎం సి
R25) M. బాబ్జి తండ్రి పేరు తెలియదు R/o శ్రీ శ్రీనివాస రెసిడెన్సీ, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా, ఒంగోలు డి ఎం సి

పై నంబరు పిటీషన్ లో పిటిషనర్లు తమను ఇన్ సాల్వెంట్స్ గా డిక్లేర్ చేసి పిటీషను షెడ్యూలు దాఖలా ఆస్తులను రెస్పాండెంట్లు తాలూకు బకాయి తీర్చుటకు అఫిషియల్ రిసీవర్ కి హ్యాండోవర్ చేయమని కోరుచూ దాఖలు చేసినందున మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిన నూ జారీకానందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం తేది 23.10.2024 కి వాయిదా వేసియున్నారు. కావున పై తేది న ఉదయం 10:30 నిమిషములకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు గారి ద్వారా గాని ఇందు విషయమై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

అద్దంకి **ఇట్లు**
12.9.24 **పంచాగ్నుల రమేష్**
అడ్వకేటు, అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ 99487 88290

సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-పొదిలి

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి స్థానిక సిఐటియు కార్యాలయంలో వివిధ సంఘాల నాయకులు నివాళులర్పించారు. సిఐటియు, జన విజ్ఞాన వేదిక, యూటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీతారామయ్య సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, పొదిలి మండల యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రమణ్యాచారి, జెవివి నాయకులు ఐజక్, బి.దేవ ప్రసాద్, ఎస్.కె బాజీ, ఆర్టీసీ యూనియన్ నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సుబ్బారావు, గొనె శ్రీను, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాయల తిరుపతయ్య, ప్రజాశక్తి వెంకటేశ్వర రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పొదిలిలో ఏచూరికి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు



ప్రజాశక్తి కార్యాలంలో ఏచూరికి నివాళులర్పిస్తున్న సిబ్బంది



మార్కాపురంలో ఏచూరికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మార్కాపురం: అన్ని వర్గాల ప్రజల కోసం జీవితాంతం శ్రమించి అస్తమించిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరికి ఆ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు ఘన నివాళులు అర్పించారు. గురువారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏచూరి మృతి పట్ల సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు ఎన్.వి.రమణ పాల్గొని మాట్లాడారు. సీతారాం ఏచూరి సేవలను కొనియాడారు. ఆయన లేని లోటు అన్ని వర్గాలకు తీరనిదన్నారు. ఆయన జీవితం ప్రజాసేవకు అంకితం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డికెఎం రఫి, గుమ్మా బాలనాగయ్యలతో పాటు పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

అర్ధవీడు మాజీ సర్పంచి రామిరెడ్డి మృతి

ప్రజాశక్తి-మార్కాపురం



రామిరెడ్డి (ఫైల్)

అర్ధవీడు మాజీ సర్పంచి మున గాల రామిరెడ్డి (89) గురువారం మృతి చెందారు. ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధప డుతున్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. రామిరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతు న్నారు. మాజీమంత్రి కందుల ఓబులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందుల నాగార్జునరెడ్డిలకు ప్రధాన అనుచరుడు. మునగాల రామిరెడ్డి సర్పంచిగా పని చేసిన కాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేశారు. సాయం చేయడమే తప్ప స్వార్థం లేని వ్యక్తిగా పేరు గడించాడు. తాను ఓ రాజకీయ పార్టీలో కొనసాగినా అందరి వాడిగా రామిరెడ్డి వ్యవహ రించేవారు. ఆయన కుమారుల్లో ఒకరైన మునగాల చంద్రశేఖరరెడ్డి మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా కొనసాగుతు న్నారు. రామిరెడ్డి మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకటరాంబాబు, కుందురు నాగార్జున రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు సంతాపాన్ని ప్రక టించారు. రామిరెడ్డి భౌతిక కాయానికి అర్ధవీడులో శు క్రవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వరద బాధితులకు రూ.లక్ష విరాళం

ఎమ్మెల్యే బిఎన్‌కు చెక్కు అందజేసిన మాదాల నరసయ్య

ప్రజాశక్తి - సంతనూతలపాడు

సంతనూతలపాడులో మండలంలోని మైనంపాడు గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు మాదాల నరసయ్య వరద బాధితులకు రూ.లక్ష, చీమకుర్తిలో అన్నా క్యాంటీన్ నిర్వహణకు రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఒంగోలు పట్టణం లోని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్ విజయ్ కుమార్ నివాసంలో ఎమ్మెల్యేకి ఈ మేరకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ మాదాల నరసయ్యను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, మాజీ సొసైటీ అధ్యక్షుడు మాదా ల రాంబాబు, మాదాల రవి తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: వరద బాధితులకు అన్ని వేళలా సిపిఐ అండగా ఉంటుందని నియోజకవర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులో సిపిఐ మండల కార్యదర్శి గోపవరపు వెంకట గురునాథం ఆధ్వర్యంలో వరద బాధితులకు గురువారం విరాళాలు సేకరించారు. గ్రామంలోని వ్యాపార సంస్థలతో పాటు ఇంటింటికీ తిరిగి విరాళాలు సేకరించారు. దుస్తులు, రూ.8,140 నగదు సేకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణాల రామయ్య, జీవీ గురునాథం, కేసనపల్లి నాని, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు చెక్కు అందజేస్తున్న మాదాల నరసయ్య

మార్కాపురం: విజయవాడ వరద బాధితులకు సహా యార్థంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో రూ.25 వేలు విరాళంగా సేకరించినట్లు ఆ పార్టీ కార్యదర్శి అందె నాసరయ్య గురువారం తెలపారు. ప్రజల పక్షాన పోరాటాలు సాగిస్తూనే... విపత్తుల సమ యంలోనూ బాధితులను ఆదుకునేందుకు కమ్యూనిస్టులు ముందు వరసలో ఉంటారన్నారు. సేకరించిన విరాళం మొత్తం సిపిఐ రాష్ట్ర పార్టీకి అందజేస్తామన్నారు. విరాళాల సేకరణ కార్యక్రమంలో తాపీ మేస్త్రిల అసోసియేషన్ అధ్య క్షులు వై.రామిరెడ్డి, కరాటే మాస్టర్ మారంరెడ్డి శ్రీనివాస రెడ్డి, పూల సుబ్బయ్య కాలని కోయ శాఖ సహాయ కార్యదర్శి డి.అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.

వరదల కారణంగా రూ.1085 కోట్ల నష్టం..

(మొదటిపేజీ తరువాయి)

నష్టం వాటిల్లింది.

జిల్లాలో 32,771 మంది రైతులకు చెందిన 86,659 ఎకరాలలో వ్యవసాయ పంటలకు రూ.453 కోట్ల మేర నష్టం వాటిల్లింది. 8,468 మంది రైతులకు చెందిన 11,537 ఎకరాలలో ఉద్యాన పంటలకు రూ.129 కోట్ల వరకు నష్టం జరిగింది. వరద తాకిడికి 7,943 గహాలు నీటమునిగి రూ.9.52 కోట్ల నష్టం జరిగింది. 202 కిలోమీటర్ల మేర పంచాయతీ రహదారులు దెబ్బతినడంతో రూ.96.23 కోట్ల నష్టం జరిగింది. ఆర్అండ్‌బి రహదారులు 191 కిలో మీటర్ల మేర దెబ్బతిని రూ.382.54 కోట్ల నష్టం జరిగింది. లంక గ్రామాల్లో రెండు విద్యు త్ సబ్‌స్టేషన్లు వరదనీటిలో మునగడంతో రూ.1.17 కోట్లు నష్టం వాటిల్లింది. 888 ఎకరాలలో ఆక్వా సాగు దెబ్బతిని రూ.10.17 కోట్ల మేర నష్టం జరిగింది. 25 పాఠశాలల భవనాలు దెబ్బతినడంతో రూ.3.83 కోట్ల నష్టం వాటిల్లినట్లు జిల్లా అధికారులు లెక్కలు తేల్చారు. మొత్తంగా వరదల కారణంగా జిల్లాలో రూ.1,085 కోట్ల మేర నష్టం వాటిల్లింది. ఈ మేరకు జిల్లాకు వచ్చిన కేంద్ర బందానికి నష్టాల నివేదిక ఇచ్చారు.

కృష్ణానది కరకట్టను పటిష్టపరచాలి

జిల్లా పరిధిలో ఉన్న కృష్ణానది కరకట్ట బలోపేతానికి తక్షణమే నిధులు కేటాయించా లని గ్రామస్తులు కేంద్ర బృందాన్ని కోరారు. వరద తాకిడికి మొదటిగా అరవింద వారధి సమీపంలోనే గండి పడింది. దిగువన ఉన్న పంటపొలాలు, ఇటుక బట్టీలు నీటముని గాయి. అరవింద వారధి రైలింగ్ మీదుగా అడుగుకు మించి వరద పారింది. ఇక్కడి గట్లను పటిష్టపరచాలని కోరారు. పెసర్లంక ప్రధాన రహదారిని పునరుద్ధరిస్తూ రిటర్నింగ్ వాల్ నిర్మించాలని గ్రామస్తులు కోరారు. భట్టిప్రోలు మండలం ఓలేరు తూర్పుపాలెం వద్ద బలహీనపడిన కరకట్టను, రేపల్లె మండలం రావి అనంతవరం గ్రామం వద్ద దెబ్బతిన్న కరకట్టను పటిష్టం చేయాలన్నారు. భవిష్యత్‌లో ఎలాంటి ముంపు సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి నిధులు కేటాయిస్తామని, తక్షణమే అంచనాలపై నివేదిక ఇవ్వాలని జల వనరులశాఖ అధికారులను కేంద్ర బందం ఆదేశించింది. వ్యవసాయ పంటలకు జరిగిన నష్టంపై కేంద్రానికి స్పష్టమైన నివేదిక ఇస్తామని కేంద్ర బృందం అధికారులు రైతులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

కృష్ణానది వరద విపత్తు ప్రకృతి వైపరీత్యమే.!

(మొదటిపేజీ తరువాయి)

అపార నష్టం వాటిల్లిందన్నారు. కష్ణా నది పరివాహక ప్రాంతాల్లోని లంక గ్రామాలకు చెందిన రైతులు భారీగా నష్ట పోయారన్నారు. మానవతా దకృథంతో రైతులపై బ్యాంకర్లు కనికరం చూపాలన్నారు. విపత్తునకు గురైన ప్రాంతాలలో బ్యాంకర్లు అవగాహన సదస్సులు నిర్వహించి రుణ సదు పాయానికి కషి చేయాలన్నారు. రుణాల రీ షెడ్యూల్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలన్నారు. రికవరీలపై ఒత్తిడి చేయరాదన్నారు.

వరద బాధితులను ఆదుకోవడానికి బ్యాంకర్లందరూ ఒక రోజు వేతనాలను విరాళంగా ఇవ్వనున్నట్లు ఎల్‌డిఎం శివకష్ణ తెలిపారు. విపత్తు సహాయ నిధికి విరాళంగా ఇస్తామన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, రీజనల్ మేనేజర్ మాధురి, వివిధ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

రక్షించిన మెరైన్ పోలీసులు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకాల సముద్ర తీరంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను మెరైన్ పోలీసులు కాపాడారు. టంగుటూరు పంచాయతీలోని చెల్లెమ్మ తోటలో నివాసముంటున్న జంపాల లీలావతి కుటుంబ సమస్యలతో పాకల తీరంలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. గణేష్ నిమజ్జనం కోసం సముద్రం దగ్గర డ్యూటీలో ఉన్న రామాయపట్నం మెరైన్ పోలీసులు మస్తాన్ షరీఫ్ మరియు సిబ్బంది జె.వెంకటేశ్వర్లు, పి.వేణు, పి.కడలి రాజు మహిళను రక్షించారు. అనంతరం ఆమె బంధువులకు అప్పగించారు.

పంది దాడిలో వ్యక్తికి గాయాలు

పొలంలో గడ్డి కోస్తుండగా ఘటన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

అడవి పంది దాడితో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని కొత్తూరు గ్రామంలో గురువారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. కొత్తూరు గ్రామానికి చెందిన ఏరువ జయ రామిరెడ్డి తన పత్తి పొలంలో గేదెలకు గడ్డి కోస్తుండగా పిల్లలతో ఉన్న అడవి పంది దాడి చేసింది. నడుం, తొడలపై తీవ్రంగా గాయ పరిచింది. బాధితుడిని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు అందించి మెరుగైన చికిత్సలు నిమిత్తం మార్కాపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

తండ్రిపై కొడుకు దాడి

ప్రజాశక్తి - కంభం రూరల్

మండలంలోని తురిమెళ్ళలో తండ్రిపై కొడుకు ఇటుక రాయితో దాడి చేసిన సంఘటన గురువారం చోటు చేసు కుంది. స్థానికుల వివరాల ప్రకారం.. దూదేకుల గాలయ్య తన కొడుకు జమాల్ ఇంట్లో ఉన్న ఇన్వర్టర్ బ్యాటరీని తన ఇంట్లో ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో ఆగ్రహించిన జమాల్ తండ్రిపై ఇటుక రాయితో దాడి చేశాడు. దాడిలో తండ్రి గాలయ్య తీవ్రంగా గాయపడగా స్థానికులు ఆయనను కంభం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి -కంభం రూరల్

కంభం పట్టణంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా గురువారం పోలీసులు పట్టుకున్నారు. ఓ ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా గుర్తించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఆటోలో సుమారు 30 బస్తాలకు పైగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. అర్ధవీడు నుంచి పెద్దారవీడుకు ఈ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయడంతో పాటు ఆటోను అధికారులు సీజ్ చేశారు.

చిన్నారులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

మార్కాపురం లేబర్ ఆఫీసర్ భూపాల్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని మార్కాపురం లేబర్ ఆఫీసర్ ఎం భూపాల్ హెచ్చరించారు. గురువారం ఆయన యర్రగొండపాలెం పట్టణంలో హోటళ్లు, వ్యాపార సంస్థలు, ఇతర షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మికులను పనిలో పెట్టుకునే యజమానులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి యజమానులకు ఆరు నెలల నుంచి ఏడాది జైలు, రూ.పది వేల నుంచి రూ.20 వేలు వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాల కార్మికులను పనిలో పెట్టుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం షాపుల యజమానులపై లేబర్ లైసెన్సులపై అవగాహన కల్పించారు. 50 సంవత్సరాలలోపు కార్మికులంతా ఈశ్రమ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్కాపురం డివిజన్ పరిధిలో 16 వేల మంది కార్మికులు రిజిస్టర్ అయిన్నట్లు తెలిపారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకు 40 మంది కార్మికులను రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ షాపులకు లేబర్ లైసెన్సులు కలిగి ఉండాలని తెలిపారు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళి



సహాయ నిధి అందజేస్తున్న విక్రమ నారాయణ కుటుంబం

రూ.1.55 కోట్ల సాయం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని గునసపూడి గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త విక్రమ్ నారాయణరావు కుటుంబం విజయవాడ వరద బాధితుల సహాయార్థం భారీగా విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు గురువారం అందజేశారు. రూ.కోటి 55 లక్షల విరాళాన్ని అందించారు. పెద్ద మొత్తంలో వరద బాధితులకు సహాయం అందజేసిన యువ పారిశ్రామికవేత్త విక్రమ్ నారాయణరావు, అతని కుటుంబ సభ్యులను సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందించారు. కష్టకాలంలో బాధితులకు అండగా విరాళం ఇవ్వటం గొప్పతనమని అన్నారు. విరాళం అందించిన వారిలో విక్రమ్ నారాయణ, తండ్రి విక్రం వెంకట్రావు, తమ్ముడు విక్రమ్ అజయ్ కుమార్, సంతనూతలపాడు ఎంఎల్ఎ విజయకుమార్, దివికోదు రాము పాల్గొన్నారు.

అద్దంకి : వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు దాతలు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విరాళాలు గురువారం అందజేశారు. ఇంకొల్లు మండలం గంగవరంకు చెందిన కరి సత్యనారాయణ రూ.50వేలు, జె పంగులూరు మండల మహిళా సమాఖ్య రూ.1.01లక్షలు, ఎపిఎస్ ఆర్టీసీ అద్దంకి విశ్రాంత ఉద్యోగుల సంఘం రూ.20వేలు, అంగన్‌వాడీ కార్యకర్తలు రూ.87వేలు అందజేశారు.


చందలూరులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శ

మంత్రి గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పలువురిని గురువారం పరామర్శించారు. గ్రామంలో ఇటీవల మరణించిన పోలూరి సింగయ్య కుటుంబ సభ్యులను, ఇటీవల మరణించిన అల్లం అంజమ్మ కుటుంబ సభ్యులను, చిట్టాబత్తిన సుబ్బారావు, పాలెపు హనుమంత రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామానికి చెందిన పెంట్యాల చంద్రమ్మ దశదిన కార్యక్ర మానికి హాజరయ్యారు. గ్రామంలో పలువురు నాయకులను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తెలుగుదేశం అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి హరి వెంకట సుబ్బారావు, పెంట్యాల రాధాకృష్ణ, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, రామలింగేశ్వరస్వామి, గుర్రం ఆదిశేకర్, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, ఎనికపాటి అశోక్, ఎర్ర శ్రీనివాసరెడ్డి, గుదిబండ్ల ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ పొన్నం రవి, గొట్టిపాటి కాజాస్వామి ఉన్నారు.

14న జాతీయ మెగా లోక్ అదాలత్

ప్రజాశక్తి - రేపల్లె


జడ్జ్ వెంకటేశ్వర్లు

ఈనెల 14న 2వ శనివారం స్థానిక కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు తెలిపారు. కోర్టు పరిధిలోని కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, ఎక్సైజ్, కుటుంబ తగాదాలు, ప్రి లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. తద్వారా కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతుందని తెలిపారు.


ఏచూరికి నివాళి అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య నివాళి అర్పించారు. సిపిఎం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

చీరాల : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి (72) ఊపిరితిత్తుల సమస్యతో ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యాశాల్లో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సిపిఎం నాయకులు చింతిస్తూ స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఏచూరి మరణం సిపిఎంకు తీరని లోటని అన్నారు. ఆయన ఆదర్శాలను కొనసాగిస్తామన్నారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్ బాబురావు, పి కొండయ్య, ఎం వసంతరావు, డి నారప రెడ్డి, మాదాల అంజయ్య, గొర్ల శ్రీను, సుబ్బారావు, ఎస్‌డబ్లూఎఫ్ నాయకులు బి శ్రీనివాసరావు, కెబికె రెడ్డి ఉన్నారు.

రేపల్లె : సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) శ్వాసకోశ సమస్యతో ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ నివాళులర్పించారు. ఈసందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ ఏచూరి సర్వేశ్వర సోమయాజులు, కల్పకం దంపతులకు 1952 ఆగస్టు 12న చెన్నైలో జన్మించిన సీతారాం ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐ చేరారని గుర్తు చేశారు. 1975లో సిపిఎం ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నాని, 1985లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైయ్యారని అన్నారు. ఆయన కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచె లంచెలుగా ఎదిగి జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగారని అన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా పనిచేశారని అన్నారు. సీతారాం విద్యాభ్యాసం హైదరాబాద్‌లో సాగిందని, ఆ తర్వాత ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థిక శాస్త్రంలో బిఎ, జవహర్ లాల్ వర్సిటీలో ఎంఎ పూర్తి చేశారని అన్నారు. సీతారాం ఏచూరి మరణం దేశంలో పీడిత ప్రజలు వర్గ పోరాటాలకి తీవ్రమైన లోటని అన్నారు. తుదిశ్వాస విడిచే వరకు మార్క్సిస్టు దృక్పథంతో సోషలిజం లక్ష్యంగా పనిచేశారని అన్నారు. దేశంలో మతం, కులం పేరుతో చీలికలు తేస్తూ అధికారమే లక్ష్యంగా నడుస్తున్న నేటి రాజకీయాల తరుణంలో ఆయన నాయకత్వంలో అనేక సవాళ్లను ఎదుర్కొని ప్రజా ఉద్యమాలు నిర్వహించడంలో ఏచూరి విజయవంతం అయ్యారని అన్నారు. ఆయన భౌతిక కాయాన్ని కూడా వైద్య పరిశోధనల కోసం ముందుగానే ప్రజలకు అంకితం చేశారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నేతలు కెవి లక్ష్మణరావు, కె రమేష్, బి ధర్మరాజు, కె వెంకట్, యు రామకృష్ణ, ఎం వెంకటేశ్వరరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

పర్చూరు : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల పలువురు కమ్యూనిస్టు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే అనేక ఉద్యమాల్లో పాల్గొన్నట్లు పర్చూరు మాజీ ఎఎంసి చైర్మన్ నరిశెట్టి ఆచార్యులు అన్నారు. దేశంలో అత్యవసర పరిస్థితిని విధించినప్పుడు జైలు జీవితం గడిపిన వారిలో ఆయన కూడ ఒకరని తెలిపారు. హక్కుల కోసం జరిగిన పోరాటాల్లో పేదల పక్షాన నిలబడిన వ్యక్తి ఏచూరిని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి ప్రతాప్, బండి శంకరయ్య, ప్రభుదాసు, బండారు చిన్నదాసు, కె శ్రీనివాసరావు, మత్తె డేవిడ్ పాల్గొన్నారు.


సీతారాం ఏచూరికి నివాళులర్పించిన టి కృష్ణమోహన్


కొల్లూరు : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణానికి మండలంలోని తోకలవానిపాలెంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి టి కృష్ణమోహన్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణించడం బాధాకరమని అన్నారు. విద్యార్థి దశ నుండి ఉద్యమాల వైపు నడిచేవాడని అన్నారు. మన దేశ సమస్యలే కాకుండా అంతర్జాతీయ సమస్యలపై అధ్యాయనం చేసేవాడని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ప్రధాన కర్తవ్యమని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొనిగల సుబ్బారావు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి : సిపిఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి (72) అనారోగ్య మృతి చెందడం ప్రజా ఉధ్యమానికి తీరని లోటని సిపిఎం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో గురువారం సంతాపం తెలిపారు. ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆయన మృతి సిపిఎంకే కాకుండా దేశ రాజకీయాల్లో తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె రఘు చంద్, ఎం త్రిమూర్తులు, పొనక రామాంజనేయులు, బి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఇంకొల్లు : సీతారాం ఏచూరి మృతి సీపీఎంకు, ప్రజా ఉధ్యమాలకు, దేశ రాజకీయాలకు తీరని లోటని సిపిఎం నాయకులు కందిమూళ్ళ రాంకోటేశ్వరరావు అన్నారు. ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబురావు, నాగండ్ల వెంకట్రావు, తలపనేని రామారావు., టి ఏసయ్య పాల్గొన్నారు.


రేపల్లెలో ఏచూరికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు


ఏచూరికి నివాళి అర్పిస్తున్న అద్దంకి సిపిఎం నాయకులు


కామ్రేడ్ ఏచూరికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కృషి

- మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి


నూతన బస్సులో ప్రయాణిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రయాణికుల సౌకర్యార్థం అద్దంకి టు హైదరాబాద్‌కు మరో రెండు సర్వీసులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ గ్యారేజి ఆవరణలో మొక్క నాటారు. అనంతరం న్యూ సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఎపిఎస్ఆర్టీసీ వ్యవస్థ నిర్వీర్యమైందని అన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజలు సుఖవంతంగా ప్రయాణించేందుకు ఆర్టీసీ నూతన బస్సులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. 13లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులకు బదులుగా కొత్త బస్సులు అందించినట్లు తెలిపారు. ఆర్టీసీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అద్దంకి నుండి హైదరాబాదు, బెంగుళూరు వంటి సుదూర ప్రాంతాలకు ప్రయాణించేందుకు అనువుగా 10 కొత్త బస్సులు ఇవ్వనున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలో రాష్ట్రం మొత్తం మీద 1500 బస్సులు కొత్తగా కొనుగోలు చేసినట్లు తెలిపారు. పట్టణాల్లో విద్యా సంస్థల నుండి గ్రామీణ ప్రాంతాల విద్యార్థినీ, విద్యార్థులకు, ప్రజలకు బస్సు సేవలు త్వరలో పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు సహకారంతో అద్దంకి ఆర్టీసీ డిపోను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురానున్నట్లు తెలిపారు. ఆదర్శ డిపోగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్ఎం, డిపో మేనేజర్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న సుబ్బారావు

లో వోల్టేజీ సమస్యపై సిపిఎం వినతి

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక కేటీ కాలనీలో లో వోల్టేజీ వస్తుందని విద్యుత్ సిబ్బంది శ్రీనివాసరావును కలిసి సిపిఎం మండల నాయకులు బొనిగల సుబ్బారావు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో 7రోజుల నుండి లో వోల్టేజీ వస్తుందని ప్రజలు చెబుతున్నారని అన్నారు. గ్రామంలో 200 గృహాలు ఉన్నాయని, దీనికి తోడు అకాల వర్షాల వలన ఇంటికొకరు జ్వరాల బారిన పడి బాధపడుతున్నారని తెలిపారు. గ్రామంలో రాత్రి సమయాల్లో లో వోల్టేజ్ వస్తుందని తెలిపారు. దీని వలన ప్రజలు, చిన్న పిల్లలు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల వెంకటేశ్వరమ్మ, బాపట్ల శివగంగా, చెవురు సుభద్ర పాల్గొన్నారు

పోరాట యోధుడు 'ఏచూరి'

- ఢిల్లీలో కన్నుమూసిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి
- ప్రకాశం జిల్లాతో ప్రత్యేక అనుబంధం
- సిపిఎం జిల్లా కమిటీ ఘన నివాళి..
- నేడు జిల్లావ్యాప్తంగా సంతాప సభలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కమ్యూనిస్ట్ యోధుడు, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఆచూరి కన్నుమూశారు. భారతదేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన సీతారాం ఏచూరి ఇక లేరు. ఆయన మృతి కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు. సీతారాం ఏచూరికి ప్రకాశం జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉంది. సీతారాం ఏచూరి మరణానికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. ఒంగోలు, సుందరయ్య భవన్‌లో సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. శుక్రవారం జిల్లావ్యాప్తంగా సిపిఎం జెండాలను అవనతం చేసి.. ఒంగోలు సుందరయ్య భవన్‌తో పాటు అన్ని మండల కేంద్రాలలో సంతాప సభలు నిర్వహించాలని పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు.

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. శ్వాస కోశ సంబంధిత వ్యాధితో ఆయన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించారు. ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు ఢిల్లీలోని ఎయిమ్స్(ఆలిండియా మెడికల్ సైన్సెస్) దానం చేయటం గమనార్హం.



సీతారాం ఏచూరితో ప్రజాశక్తి జిఎం ఎంఎల్‌వి.ప్రసాదరావు

ప్రకాశం జిల్లాతో ప్రత్యేక అనుబంధం

సీతారాం ఏచూరికి ప్రకాశం జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉంది. ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షులుగా ఉన్నప్పుడు జిల్లాలో జరిగిన సమావేశాలలో పాల్గొన్నారు. ఎన్నికలలో సిపిఎం అభ్యర్థుల గెలుపు కోసం శాయశక్తులా కృషి చేశారు. సీతారాం ఏచూరి ప్రకాశం జిల్లా సిపిఎం నేతలతో ఆత్మీయ సంబంధాలు కలిగి ఉన్నారు.

– 1982లో ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షులుగా ఉన్నప్పుడు సిపిఎం జిల్లా జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరయ్యారు.

– 1994లో సిపిఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యునిగా సీతారాం ఏచూరి సంతనూతలపాడు నుంచి తవనం చెంచయ్య ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఆయన గెలుపు కోసం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మైనంపాడులో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు.

– 2009లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులుగా సీతారాం ఏచూరి సంత నూతలపాడు సిపిఎం అభ్యర్థి జాలా అంజయ్య గెలుపు కోసం సంతనూతలపాడు కేంద్రంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏచూరికి సిపిఎం ఘన నివాళి

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సిపిఎం జిల్లా కమిటీ ఘన నివాళులర్పించింది. ఒంగోలు సుందరయ్య భవన్‌లో గురువారం సాయంత్రం సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాల వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్దయ్య మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ ఓ యోధుడిని కోల్పోయిందని, ప్రజా సమస్యలపై నినదించిన సీతారాం ఏచూరి గళం మూగబోయిందని పేర్కొన్నారు. దేశ, విదేశాలలో విదేశాంగ విధానాలపై ఆయన గళం వినిపించారన్నారు. రాజ్యసభ సభ్యునిగా ప్రజా సమస్యలను సీతారాం ఏచూరి చర్చించి పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని,



కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, ఎస్‌కె మాబు, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు జిల్లావ్యాప్తంగా సంతాప సభలు

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభలు జిల్లావ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తెలిపారు. శుక్రవారం సిపిఎం జెండాలను అవనతం చేసి అన్ని మండల కేంద్రాలలో సంతాప సభలు నిర్వహించాలన్నారు. ఒంగోలు సుందరయ్య భవన్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే సీతారాం ఏచూరి సంతాప సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

సిఐటియు జిల్లా కమిటీ నివాళి

సీతారాం ఏచూరి మృతికి సిఐటియు జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాలం సుబ్బారావు, ఎం.రమేష్, గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అఖిలభారత కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా భారతదేశ పరిస్థితికి అనుగుణంగా ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మృతి చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఎస్‌కెఎం సంతాపం

సీతారాం ఏచూరి మృతికి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగా రావు సంతాపం తెలియజేశారు. సీతారాం ఏచూరి దేశంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సిపిఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ నివాళి

సీతారాం ఏచూరి మృతికి సిపిఐ(ఎంఎల్) రెడ్ స్టార్ నాయకులు భీమరవపు సుబ్బారావు సంతాపం తెలియజేశారు. సీతారాం ఏచూరి మరణం పీడిత, తాడిత ప్రజా ఉద్యమాలకు ముఖ్యంగా నేడు ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమానికి తీవ్ర నష్టమన్నారు. సామాజిక మార్పు కోసం అనేక విద్యార్థి ఉద్యమాలు, ప్రజా, ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించిన సీతారాం ఏచూరి మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు.

వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

సీతారాం ఏచూరి (72) మరణం భారత దేశ వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏచూరి మతికి సిపిఐ ప్రకాశం జిల్లా సమితి పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలుగు ఇంట పుట్టిన ఏచూరి విద్యార్థి దశలోనే విద్యలో అత్యుత్తమ స్థాయిలో నిలవడంతో పాటుగా వామపక్ష విద్యార్థి సంఘం లో చురుకైన పాత్రను పోషించారని పేర్కొన్నారు. అంచలం చెలుగా ఎదిగి సిపిఎంలో కీలక స్థాయికి ఎదిగారన్నారు.

అజాతశత్రువు సీతారాం ఏచూరి

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు సంతాపం తెలిపారు. రాజకీయాల్లో సీతారాం ఏచూరి అజాతశత్రువుగా నిలిచారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అత్యంత ప్రజా దరణ కలిగిన నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని పేర్కొన్నారు.



సీతారాం ఏచూరితో మహిళా కార్యకర్తలు (ఫైల్)





1994లో మైనంపాడులో సిపిఎం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా సీతారాం ఏచూరితో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు సిద్ధయ్య, జిల్లా నేతలు



మైనంపాడులో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఏచూరి (ఫైల్)

సిపిఎం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వరదల కారణంగా జువ్వలపాలెంలో చేనేత వర్గానికి చెందిన 17 కుటుంబాలకు చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామానికి చెందిన చిలుకోటి లక్ష్మీనారాయణ, వెంకట రత్నం దంపతులు బహుకరించిన దుప్పట్లు, చీరలను సిపిఎం నాయకులు గురువారం అందజేశారు. పెసర్లంక, పల్లెపాలెంకు చెందిన పది మంది భజన కళాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ లక్ష్మీనారాయణ, వెంకటరత్నం దాతృత్వాన్ని కొనియాడారు. వరదల కారణంగా లంక గ్రామ వాసులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వారిని మానవతాల దృక్పథంతో ప్రతి ఒక్కరు ఆదుకొనేందుకు ముందుకు రావాలని కోరారు. దుప్పట్లు అందజేసిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దీపాల సత్యనారాయణ, మురుగుడు సత్యనారాయణ, కె రామస్వామి పాల్గొన్నారు.


ఎన్నారై మయూరువల్లి సహకారంతో దుస్తులు పంపిణీ

కొల్లూరు : అమెరికాలో నివాసం ఉంటున్న బాపట్ల నివాసి మయూరివల్లి సహాయ సహకారంతో మండలంలోని వరద ముంపు గ్రామమైన కిస్కిందపాలెంలో రిటైర్డ్ సిండికేట్ బ్యాంక్ ఎజిఎం వీరనారాయణ, రిటైర్డ్ ఆర్డీఒ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఒక చీర, దుప్పటి, లుంగీ, టవలు పంపిణీ చేశారు. బిఎల్‌కె ప్రసాద్, సుంకర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపల్లె : భారీవర్షాలకు నిరాశ్రయులైన బేతపూడి పొలిమేరల్లో నివశిస్తున్న నిరుపేద గిరిజనులకు సినీ దర్శకుడు దిలీప్ రాజా చాపలు, ఆహార పొట్లాలు, మినరల్ వాటర్ బాటిల్స్ గురువారం పంపిణి చేశారు. పాముల పుట్టల ప్రక్కన, కాలువ గట్టుపైన, చెట్లకింద జీవిస్తున్న యానాది సామాజిక వర్గానికి మానవతా దృక్పదంతో తనకున్నదాంట్లో సాయం చెయ్యడానికి గ్రామానికీ వచ్చినట్లు తెలిపారు. గతంలో ఇదే సామాజికవర్గానికి చెందిన చంద్రయ్య తీవ్ర అనారోగ్యానికి గురికాగా తానే స్వయంగా వచ్చి తెనాలి హాస్పిటల్లో చికిత్స చేయించానని గుర్తు చేశారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు చంద్రయ్య అనారోగ్యంతో మరణించినట్లుగా ఇక్కడ గిరిజనులు తెలిపారని ఆయన విచారం వ్యక్తం చేశారు. 'ఫర్ ది లీస్ట్ ఆఫ్ దెమ్' నినాదంతో సమాజంలో దయనీయ పరిస్థితిలో జీవిస్తున్న నిరుపేదలైన యానాది సామాజికవర్గానికి తెనాలి, కొలకలురు, బాపట్ల గ్రామాల్లో తాము సేవలందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జూలకంటి బుజ్జిబాబు, మాజీ సర్పంచ్ ఇంటూరి విజయభాస్కర్ పాల్గొన్నారు.

అద్దంకి : కనీ వినీ ఎరుగని రీతిలో సంభవించిన వరదల్లో సమస్తం కోల్పోయిన కొల్లూరు ప్రాంతవాసులకు రోటరీ క్లబ్స్ సహకారంతో నిత్యావసర సరకుల కిట్స్ గురువారం పంపిణీ చేశారు. 'అపద్భందు'లో రోటరీ క్లబ్ తరపున సీనియర్ రొటేరియన్ కాకర్ల వెంకటేశ్వర్లు, రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య పాల్గొన్నారు.


వరద బాధితుల సేవలో రోటరీ ప్రతినిధులు


మాట్లాడుతున్న ఎంపిడిఒ ప్రద్యుమ్నకుమార్

పారిశుధ్యాన్ని పర్యవేక్షించాలి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వెల్ఫేర్ అండ్ ఇంజనీరింగ్ సహాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య పర్యవేక్షణ బాద్యత వెల్ఫేర్ సహాయకులకు కేటాయించినట్లు ఎంపిడిఒ ప్రద్యుమ్నకుమార్ తెలిపారు. మండలంలోని 44ప్రాధమిక, హైస్కూల్స్ నందు ప్రతి సోమ, గురువారాల్లో స్వయంగా వెళ్ళి టాయిలెట్స్, వాష్ బేసిన్, ఫ్లోర్లను పర్యవేక్షించి యాప్ నందు ఫోటోలు అప్లోడ్ చేయాలని తెలిపారు. పాఠశాల కమిటీ బుధ, శుక్రవారంలో పర్యవేక్షించి యాప్ నందు ఫోటోలు అప్లోడ్ చేయాలని తెలిపారు. యాప్‌లో అప్లోడ్ చేసే విధానంపై అవగాహన, సమీక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు పబ్లిక్ గ్రేవేన్సు సిస్టం, స్వచ్ఛత హి సేవే 13 నుండి అక్టోబర్ 02వరకు జరిగే కార్యక్రమం, 2024 - 25 ఇంటి పన్ను డిమాండ్లు నిర్దారణ వంటి అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి ఎ రామకృష్ణ పాల్గొన్నారు.

రైతులకు పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - నగరం


రైతు సమ్మెట శ్రీనివాసరావు

మండల కేంద్రమైన నగరంలోని రైతు సమ్మెట శ్రీనివాసరావు ఏడెకరాలు స్వంతంగా మరో 3ఎకరాలు కౌలుకు తీసుకుని మొత్తం పది ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేచేశారు. ఎకరానికి రూ.3వేల ఖర్చుతో రెండు సార్లు మోటార్లతో నీళ్ల పెట్టవలసి వచ్చిందని, దుక్కి దున్నటానికి ఎకరానికి రూ.4వేలు, నాట్లు వేసేందుకు రూ.5,400 ఖర్చు చేశారు. కలుపు మందు రూ2,500 ఎకరానికి పెట్టాల్సి వచ్చిందని తెలిపారు. తాను ఎకరానికి రూ.15వేలు పెట్టు బడి పెట్టినట్లు తెలిపారు. అయితే నాట్లు వేసిన రెండవ రోజే కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా నష్టపోయి నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ఆర్థికంగా తీవ్రమైన నష్టాలను ఎదుర్కొంటు న్నట్లు తెలిపారు. తనతోపాటు రైతులు అందరూ నష్టపోయినట్లు తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

వరదల కారణంగా రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు నిలిపివేత

ప్రజాశక్తి- పంగులూరు

ఈనెల 20 నుండి 22 వరకు జరగాల్సిన 34వ సబ్ జూనియర్స్ బాల, బాలికల ఖోఖో పోటీలను పకృతి వైపరీత్యాల కారణంగా నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి గురువారం తెలిపారు. ఈ పోటీలు పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో జరగాల్సి ఉంది. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా రాక పోకలకు రైళ్ల నిలిచిపోవడం వంటి కారణాలు, ఇబ్బందులు ఉన్నాయని ఖో ఖో పోటీలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాల సంఘ కార్యదర్శుల సలహా, సూచనలు మేరకు సెప్టెంబర్ 15న డైరెక్ట్‌గా నేషనల్ సెలక్షన్స్ ట్రైల్స్ గ్రామ పెద్దల సహాయ సహకారాలతో నిర్వహిస్తామని అన్నారు. ప్రతి జిల్లా నుండి ఐదుగురు బాలురు, ఐదుగురు బాలికలు కలిపి ప్రతి జిల్లా నుండి 10మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. సెలక్షన్స్ అనంతరం సెలెక్ట్ అయిన క్రీడాకారులకు కంటిన్యూషన్‌గా పంగులూరులోని జూనియర్ కాలేజీలో శిక్షణ ఇస్తామని చెప్పారు. కోచింగ్ క్యాంప్ అనంతరం ఈనెల 28 నుండి అక్టోబర్ 2వరకు జార?ండ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు మన రాష్ట్రం నుండి ఇరు జట్లు 25న బయలు దేరుతాయని చెప్పారు.

మొక్కజొన్నపై కత్తెర పురుగు ఉధృతి

ప్రజాశక్తి - పంగులూరు

మొక్కజొన్న పైరును సరైన సీజన్లో విత్తుకోవాలని, లేకుంటే కత్తెర పురుగు ఉధృతికి బలి కావలసి వస్తుందని వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని అలవలపాడులో మొక్కజొన్న పంటను పరిశీలించారు. కత్తెర పురుగు నివారణకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో అయితే జూన్ నెలలో, రబీ అయితే నవంబర్ నెలలో మొక్కజొన్న విత్తుకోవాలని చెప్పారు. ఆలస్యంగా విత్తుకుంటే పంటలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని అన్నారు. విత్తనం విత్తన దశ నుండి పంట కోత వరకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి మొక్కజొన్న పంటను కత్తెర పురుగు బారి నుండి రక్షించుకోవాలని తెలిపారు. విత్తనం విత్తిన వారం రోజులకు ఎకరా పొలంలో 8 - 10 లింగా కర్షణ బుట్టలు అమర్చి, పురుగు ఉధృతి గమనిం చాలని అన్నారు. వేప నూనె (1500 డిఎం) 5 మిల్లీలీ టర్లు, లీటర్ నీటికి చొప్పున పిచికారి చేస్తే తొలి దశలో తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చని చెప్పారు.

విషపు ఎర తయారీ

విషపు ఎర తయారీ ద్వారా పురుగును తగ్గించుకోవచ్చని ఎఒ సుబ్బారెడ్డి తెలిపారు. 10 కిలోల తవుడుకు, రెండు కిలోల బెల్లం కలిపి రాత్రంతా పులియబెట్టి ఉదయం వేళ 6 మిల్లీ లీటర్లు మోనోక్రోటోఫాస్ లేదా, 300 గ్రాముల తయోడికార్బ్ మందును కలిపి ఉండలుగా చేసి, పొలంలో చల్లి కత్తెర పురుగును తగ్గించుకోవచ్చని అన్నారు.


మొక్కజొన్న పైరు పరిశీలిస్తున్న ఎఒ సుబ్బారెడ్డి

రసాయన మందులతో నివారణ

తొలి దశలో పురుగు నివారణకు క్లోరిపై రిఫాస్ 20శాతం ఈసీ 25మిల్లీమీటర్లు, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని ఎఒ చెప్పారు, పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇమా మెక్టిన్ బెంజోయేట్ ఐదు శాతం ఎస్‌డి 80 గ్రాముల మందు 20 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. విత్తనం 40 - 45రోజుల దశలో పైన సాడ్ 45 శాతం ఎస్‌సి 60 మిల్లీ మీటర్లు మందు 200లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పురుగు ఉధృతి తీవ్రంగా ఉన్నప్పుడు లాంబ్డా సైహలోత్రిన్ 20శాతం ఈసీ 200 మిల్లీలీటర్లు మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. మందులు పిచికారీ చేసేటప్పుడు మొక్కజొన్న మొవ్వు సుడులు బాగా తడిసేలా పిచికారి చేయాలని చేయాలని అన్నారు.పురుగు ఉధృతిని పురుగు కలిగించే నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కజొన్న రైతులు పైన తెలిపిన సూచనల ప్రకారం పాటించి మొక్కజొన్నలో కత్తెర పురుగును తగ్గించుకోవాలని తెలిపారు.

బంజరు భూమి కబ్జాతో రైతులకు దారి కనుమరుగు

ప్రజాశక్తి - పంగులూరు

ప్రభుత్వ బంజరు భూమిని ఆక్రమించి, రైతులు వెళ్లే దారికి కంచె వేసి రైతులకు దారి లేకుండా లేకుండా చేశారని, అధికారులు తక్షణమే తమకు దారి కల్పించాలని మండలంలోని అలవలపాడు గ్రామానికి చెందిన రైతు గరికపాటి శంకర్ బాబు కోరారు. గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన అద్దంకి తాతాచార్యులు తూర్పు తక్కెళ్ళపాడు గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 96, 97లలో ఉన్న రెండు ఎకరాల బంజరు భూమిని ఆక్రమించాడని అన్నారు. ఐదెకరాల 86 సెంట్ల విస్తీర్ణం గల నేలకుంట కూడా తమదేనని చదును చేసి తాతాచార్యులు ఆక్రమించాడని ఆరోపించారు. ఆ నేల కుంట గట్టుపై గుండా దశాబ్దాలు తరబడి రైతులు తమ పొలాలకు వెళ్లే వారిని, ఇప్పుడు ఆ గట్టును పూడ్చి ఆక్రమించుకోవడంతో రైతుల పొలాలకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందన్నారు. రైతులను పొలాలకు వెళ్ళనివ్వకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసి, కాలువ తీశాడని, తూములు కూడా తీసివేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణకు గురైన నేలకుంట, బంజర భూమిని బయటకు తీసి రైతులకు దారి కల్పించాలని కోరారు.


బంజరు ఆక్రమించి రైతులకు దారి లేకుండా చేసిన దృశ్యం


ప్రశంసా పత్రం అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

ఐ-టీడీపి అధ్యక్షునికి లోకేష్ ప్రశంస

ప్రజాశక్తి - అద్దంకి

సామాజిక మాధ్యామాల వేదికగా కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ, వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించడంలో ప్రధమ స్థానంలో నిలిచిన ఐటిడిపి అద్దంకి అద్యక్షుడు షేక్ కరిముల్లాకు విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పంపిన అభినందన ప్రశంసా పత్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం అందజేశారు. ఐటిడిపిని మరింత బలోపేతం చేయాలని, వైసిపి చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని మంత్రి గొట్టిపాటి సూచించారు.


విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న కార్తీక్

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు, కొల్లూరు మండలల్లోని లంక గ్రామాల్లో వరదల కారణంగా విద్యార్థినీ, విద్యార్థుల పుస్తకాలు తడిసి పాడైపోయిన కారణంగా కార్తీక్ ఫౌండేషన్ మానతా దృక్పథంతో పెసర్లంక, పెదలంక, కిష్కింద పాలెం, తిప్పలకట్ట, పెదపాలెం, ఆముదార్లంక, జువ్వల పాలెంలోని విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు, పెన్నులు, పెన్సిల్స్, జామెంట్రీ బాక్సులు, బిస్కెట్లు, పలకలు పంపిణీ చేశారు. వరదల నాటి నుండి బాధితులకు నిత్యం తమ పౌండేషన్ అన్ని విధా లుగా సహాయ సహకారాలు అందించిందని ఫౌండేషన్ అధినేత కార్తీక్ తెలిపారు. హెచ్ఎం పి మురళీకృష్ణ, కె వెంకటరమణ, బి అనీల్, వై పున్నారావు, వి సునంద పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్రంలో వ్యవసాయంలో రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అలవలపాడు, బైట మంజులూరు గ్రామాల్లో రైతులు ఆందోళన చేశారు. సచివాలయాల్లో సెక్రెటరీలకు వినతి పత్రాలను అందజేశారు. అలవలపాడులో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచి పోయిందని అన్నారు. వ్యవసాయానికి పెట్టుబడుల కోసం బ్యాంకులు, ఇతర వడ్డీ వ్యాపారుల చుట్టూ రైతులు, కౌలు రైతులు తిరగవలసి వస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల హామీగా ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేల ప్రభుత్వం పెట్టుబడి సహాయం రైతులు అందజేయాలని కోరారు. రైతులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో పెండింగులో ఉన్న పాస్ పుస్తకాలను 1బి అడంగల్ రానందువల్ల రైతులు బ్యాంకు రుణాలకు అనర్హులవుతున్నారని చెప్పారు. గత



అలవలపాడు సెక్రటరీకి వినతి పత్రం అందజేస్తున్న రైతులు

15, 20ఏళ్ల నుండి వ్యవసాయం తీవ్ర ఒడిదుడుకులతో సాగుతుందని అన్నారు. అతివృష్టి, అనావృష్టి, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు సక్రమంగా పండక పోవటం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి కారణాలతో రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం సగటున ప్రతి రైతుకు రూ.2.50 లక్షల అప్పు ఉందని అన్నారు. సున్నా వడ్డీలు, పావలా వడ్డీలు సక్రమంగా అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే రూ.2లక్షల మేరకు అన్ని బ్యాంకుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే జిఒ నెంబర్ 22ను తక్షణ మే రద్దు చేయాలని కోరారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు కొనసాగించాలని అన్నారు. భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా వాస్తవ సాగుదారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, రైతు సంక్షేమ పథకాలు కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని అన్నారు. జిల్లాలో పెండింగు ప్రాజెక్టులన్నిటికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు 2వ జోన్‌లో వరి పంట కు నీరు ఇవ్వాలని కోరారు. కాల్వ రిపేర్లు వెంటనే చేపట్టాల ని కోరారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయ కార్యదర్శులకు అంద జేశారు. సరికొండ రామచంద్రరాజు, పూసపాటి సుబ్బ రాజు, కృష్ణం రాజు, గరికపాటి శంకర్ బాబు, గొట్టిపాటి నాగేశ్వరరావు, గరికపాటి సాగర్, లోకిరెడ్డి చెన్నారెడ్డి, కోమటి పున్నారావు, గొట్టిపాటి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.



మంత్రి గొట్టిపాటికి చెక్కు అందిస్తున్న వెలుగు సిబ్బంది

వెలుగు సిబ్బంది వరద సాయం

ప్రజాశక్తి - పంగులూరు

విజయవాడ వరద బాధితుల సహాయార్థం మండలంలోని వెలుగు సిబ్బంది, విఒఎలు తమ ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ మేరకు రూ.1.01 లక్షల విలువైన చెక్కును మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు అందజేశారు. మండలంలోని విఒఎలు, వెలుగు సిబ్బంది కలిసి అందజేసిన విరాళాలను వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిస్తున్నట్లు ఎపిఎం జ్యోతి ప్రసాద్ తెలిపారు. మంత్రి రవికుమార్ వెలుగు సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, గుర్రం శేఖర్, మాజీ జెడ్పిటిసి కరి వెంకట సుబ్బారావు, ఓబుల్ రెడ్డి, సుబ్బారావు, అశోక్, మండల ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ ఉన్నం రవి, తెలగతోటి రాధాకృష్ణమూర్తి,కాజాస్వామి పాల్గొన్నారు.



టోల్ ఫ్రీనెంబర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఐ షేక్ ఖాదర్‌బాష

ఎయిడ్స్ నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ప్రజలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో వ్యాధి పట్ల అవగాహన కలిగించాల్సిన బాధ్యత ఉందని ఎస్ఐ ఎస్‌కె ఖాదర్ భాష పేర్కొన్నారు. ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను హెల్ప్ టిఐ ఔట్రీచ్ వర్కర్లు కరుణ, శ్రావణి ఎస్ఐని మర్యాద పూర్వక కలిశారు. హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో గత నాలుగు వారాలుగా మీకు తెలుసా ఐఈసి క్యాంపెయిన్ అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత సమాజాన్ని రూపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. టోల్ ఫ్రీ 1097 నంబర్‌పై అవగాహన కలిగించాలని అన్నారు. తదనంతరం పోలీస్ స్టేషన్, పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఈ నెంబర్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పిఈలు పార్వతి, శివ పార్వతి, మల్లేశ్వరి పాల్గొన్నారు.



పర్చూరులో హెచ్ఐవి అవగాహన ర్యాలి

పర్చూరు : యువత దేనికి బానిస, నేటి బాలలే రేపటి పౌరులు, నేటి పౌరులే రేపటి దేశ పునాదులు. కాబట్టి ఈ రోజు బిఆర్‌టి అండ్ టిఎ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు వీరాల మహిళా మండలి టిఐ ప్రాజెక్ట్ ఔట్‌రీచ్ వర్కర్స్ మీకు తెలుసా -హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన నిర్వహించారు. చీకటి దారుల్లో, ముసుకు కప్పుకొని యువతను మాయచేస్తున్న చెడు స్నేహితులు మీకు తెలియకుండానే డ్రగ్స్ మత్తు పానీయాలకు అలవాటు చేసి హెచ్ఐవి, ఎయిడ్స్‌కు గురయ్యేలా చేస్తున్నారని పిహెచ్‌సి డాక్టర్ షేక్ షంషీర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 38 మిలియన్ల మంది ఎయిడ్స్‌తో జీవిస్తున్నారని అన్నారు. వీరిలో 23 లక్షల మంది భారత దేశంలో, 4లక్షల మంది మన రాష్ట్రంలో వున్నారని అన్నారు. దీని నివారణకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సజ్జ శేషకుమారి, మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ విజేత ఖాజావలికి అభినందన

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎంబిఎ విద్యార్థి సయ్యద్ ఖాజావలి 2026లో జరుగబోయే కామన్ వెల్త్ గేమ్స్ పోటీల్లో పాల్గొనటానికి అర్హత సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు గురువారం తెలిపారు. కాకినాడ జెఎన్‌టియు ఫార్మేషన్ డే సందర్భంగా ప్రకటించిన అవార్డుల్లో కళాశాల ఎంబిఎ విద్యార్థి సయ్యద్ ఖాజావలికి అప్రిసియేషన్ అవార్డు ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్‌బాబు తెలిపారు. సయ్యద్ ఖాజావలి ఇటీవల పంజాబ్‌లోని పాటియాలలో జరిగిన జాతీయ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో రెండు బంగారు, రెండు వెండి మెడల్స్ సాధించి అవార్డు సాధించినట్లు తెలిపారు. అంతర్జాయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు భారత దేశం తరపున యూరప్‌లో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ వరల్డ్ క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ సబ్ జూనియర్, జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ మాల్టా -2024 పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. 2026 కామన్



ఖాజావలిని అభినందిస్తున్న వనమా రామకృష్ణ

వెల్త్ గేమ్స్ నందు భారతదేశం తరపున పాల్గొనటకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఆనందోత్సాహల మధ్య వేడుకలను నిర్వహించి కేకును కోసి బాణా సంచా పేల్చి ఖాజావలికి అభినందనలు తెలిపారు. కళాశాల యాజమాన్యం రు.30వేల నగదు బహుకరించారు. క్రీడాకారుడు సయ్యద్ ఖాజావలిని ఎంబిఎ విభాగాధిపతి ఆర్ ఇమ్మానియేల్, డైరెక్టర్ సి సుబ్బారావు పాల్గొన్నారు.



రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్న దృశ్యం

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి - అద్దంకి

రక్త హీనతతో బాధ పడుతున్న పట్టణానికి చెందిన ఒబ్బినేడి వెంకాయమ్మ, చాటకొండ మధుసూదనరావుకు రక్తం అత్యవసరంగా ఎక్కించ వలసి రావటంతో వైద్యుల సూచన మేరకు వారి బంధువులు రోటరీ కార్యదర్శి, రక్తదాన విభాగ డైరెక్టర్ చుండూరి మురళీసుధాకరరావుని సంప్రదించారు. అద్దంకికి చెందిన దర్శి గోరంట్ల అచయ్య, డ్రై ఫ్రూట్స్ వ్యాపారి దివ్వెల వీర వెంకట సత్యనారాయణను ప్రోత్సహించి వారిచేత రక్తదానం చేయించారు. మురళీ సుధాకరరావు ప్రోత్సాహంతో 430, 431వ రక్త దానం చేశారు. పోత్సహించిన మురళీసుధాకరరావు, రక్త దాతలను రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందించారు. ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దళితుల పట్ల జగన్ కపట ప్రేమ : జనసేన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

దళితుల పట్ల వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి కపట ప్రేమ చూపుతున్నారని జనసేన జిల్లా కార్యదర్శి సామరౌతు అనురాధ పేర్కొన్నారు. కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలు పెట్టిన సంగతి గుర్తుకు లేదాని ప్రశ్నించారు. ఏదో ఉద్ధరిస్తాడని ప్రజలు 151 సీట్లు ఇస్తే పిచ్చోడి చేతిలో రాయి పెట్టిన విధంగా పరిపాలన సాగించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడని ఆరోపించారు. ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లతో బుద్ధి చెప్పారని అన్నారు. 74ఏళ్ల వయసులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో నిద్రాహారాలు లేక 10రోజులుగా అక్కడే ఉండి బాధితులకు సహాయ చర్యల్లో తోడ్పాటు అందిస్తే వైసిపి దొంగల ముఠా విమర్శించడం



సమావేశంలో జనసేన నాయకులు సామరౌతు అనురాధ

సిగ్గుచేటన్నారు. ఆమె వెంట బిజెపి వేమూరు మండల అధ్యక్షులు వి సాంబశివరావు, బిజెపి నాయకులు ఎం జనార్ధనరావు, జన సైనికులు రమేష్‌సాయి, బీసీ సంఘ అధ్యక్షులు మురాల వాసుదేవ్ గౌడ్ ఉన్నారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు

ఘనంగా గణేష్ ఉత్సవాలు

ప్రజాశక్తి - పర్చూరు

నూతలపాడులో బొడ్డు రాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 5వ రోజు రాజమండ్రి శ్రీ లలిత ఐశ్వర్యాంబిక కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శించారు. గుంటూరుకు చెందిన సౌత్ ఇండియా టిబిక్ చైర్మన్ దాసరి రాము మాట్లాడుతూ నాట్య ప్రదర్శన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిభంభించేదిగా ఉందని అన్నారు. నాట్య మయూరి శ్రీవత్సల శర్మ, రామును ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఎల్ సుబ్రహ్మణ్యం, హెచ్ మాధవరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం

ప్రజాశక్తి - పంగులూరు

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తల్లులు, గర్భవతులు, బాలింతలు, పిల్లలకు మంచి పోషకాహారాన్ని అందిస్తున్నట్లు ఐసిడిఎస్ కొరిశపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ కృష్ణకుమారి అన్నారు. మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడులోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవం గురువారం నిర్వహించారు. మహిళలు ముఖ్యంగా తల్లులు పోషకాహారం తీసుకోవాలని అన్నారు. పాలు, గుడ్లు, వేరుశెనగ ముద్దలు, ఆకుకూరలు, కాయగూరలు ఆహారంలో తీసుకోవాలని అన్నారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. పంగులూరు సెక్టార్ సూపర్‌వైజర్ జయప్రద మాట్లాడుతూ సెక్టార్‌లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార మాసోత్సవాలు జరుపుతున్నామని అన్నారు. సెక్రెటరీ రజిని,



పోషకాహారాన్ని అందజేస్తున్న అంగన్‌వాడి సిబ్బంది

ఎఎన్ఎం జానకి, పాఠశాల హెచ్ఎం ఫిరోజ్, వీరాంజనేయులు, అలవలపాడు, తూర్పుతక్కెళ్ళపాడు, తూర్పు కొప్పెరపాడు గ్రామాల రాజ్యలక్ష్మి, కిరణ్, మేరీ, వరలక్ష్మి, కల్పనా, ముంతాజ్, ఝాన్సీ, ధనలక్ష్మి, షాలిని పాల్గొన్నారు.

ముసికి సాగర్ నీరివ్వాలి

వెలుగువారిపాలెం ఎస్కేప్‌ను పరిశీలించిన ఏపీ రైతుసంఘం ప్రతినిధులు

ప్రజాశక్తి-చీమకుర్తి

ముసికి సాగరు నీరిచ్చి.. సాగరు పరివాహక ప్రాంతంలోని రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ముసికి సాగర్ నీరు అవసరమైన సందర్భంలో శాశ్వతంగా ఇవ్వడానికి ఎస్కేప్ ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలుచేయాలని కోరింది. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ఏపీ కౌలురైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు గతంలో నీరిచ్చిన తాళ్లూరు మండలం, వెలుగువారిపాలెం ఎస్కేప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జుజ్జూరి జయంతిబాబు, పమిడి వెంకటరావు మాట్లాడుతూ తీవ్రమైన కరువు ఒక పక్క, మరోపక్క లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలౌతున్నా, మంచినీటికి అల్లాడుతున్న ప్రాంతాలకు నీటిని నడపకపోవడం ప్రభుత్వ అసమర్ధత అన్నారు. ముసి ప్రాంతంలో పశువులకు, గొర్రెలకు కూడా నీరు సరిగా అందుబాటుకాక కొనుక్కొని దాహం తీర్చుకుంటున్నారన్నారు. ముసికి ఒక టిఎంసి నీరు ఇస్తే ఆ ప్రాంత రైతాంగం ఇబ్బందులు తీరుతాయన్నారు. ఓబిసిలో పూర్తిస్థాయిలో నీరు రావడం లేదని, రామతీర్థం రిజర్వాయర్ కూడా పూర్తిగా నిండలేదన్నారు. సాగరు కాలువ పరివాహక ప్రాంతంలోని చాలా చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. ఓబిసిలో పూర్తిస్థాయిలో నీరు నడిపి ముసికి నీరు నడపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిధులు కేటాయించి.. వెలుగువారిపాలెం ఎస్కేప్ వద్ద శాశ్వతంగా నీరు ఇచ్చే విధంగా రెగ్యులేటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జుజ్జూరి జయంతిబాబు, పమిడి వెంకటరావు, ఏపి కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కెజి మస్తాన్, రైతుసంఘం నాయకులు క్రిష్టిపాటి చిన్నపురెడ్డి, ముప్పరాజు బ్రహ్మయ్య పాల్గొన్నారు.



ఎస్కేప్‌ను పరిశీలిస్తున్న ఏపీ రైతుసంఘం నాయకులు

17న నులిపురుగుల మాత్రల పంపిణీ

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం ఈ నెల 17న జిల్లావ్యాప్తంగా నిర్వహించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమంపై గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రధానంగా చేతులు శుభ్రపరచుకోవడంపై చిన్నారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా మాత్రలు వేసుకోవాల్సి ఉందన్నారు. వారిని ఆరోగ్యంగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో 62,729 మంది ప్రీస్కూల్ విద్యార్థులు ఉన్నారని, తప్పనిసరిగా మాత్రలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఈ కార్యక్రమం జరిగేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవా లన్నారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. 17వ తేదీ నాటికి లక్ష్యం మేరకు మాత్రలు పంపిణీ జరగాలన్నారు. మిగిలిన వారిని గుర్తించి ఈ నెల 25వ తేదీన అందించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై నిర్లిప్తత ఉండరాదని ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా వెంకటేశ్వర్లు, డీఈవో నారాయణ, ఆర్ ఐ ఓ ఎర్రయ్య, మండల, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్‌కి రూ.లక్ష విరాళం

కలెక్టర్‌కి చెక్కు అందజేసిన లయన్స్ ప్రతినిధులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విజయవాడ వరద బాధితుల సహాయార్థం లయన్స్ క్లబ్ మెంబర్, రెడ్ క్రాస్ ఎంసి మెంబర్ సిఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళం అందజేశారు. మంగళగిరి నరసింహారావు, లయన్స్ క్లబ్ మెంబర్ షేక్ మహబూబ్ కలిసి లక్ష రూపాయలు డిడిని గురువారం ప్రకాశం భవనంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాకు అందజేశారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం గొప్ప కార్యమని వీరిని కలెక్టర్ అభినందించారు.



కలెక్టర్‌కి చెక్కు అందజేస్తున్న లయన్స్ ప్రతినిధులు

భూగర్భ నీటిమట్టం పెంచటంలో

భాగస్వాములు కావాలి

- వాటర్ బడ్జెట్ ప్రణాళికను ప్రజలకు వివరించాలి
- అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో భూగర్భ నీటిమట్టం పెంచడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లాలో భూగర్భ వనరుల పరిస్థితిపై గురువారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలోని భూగర్భ వనరుల పరిస్థితిపై ఆ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో 57 గ్రామాలలో పరిమితికి మించి భూగర్భ జలాలను వినియోగించిన్నట్లు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ అక్టోబర్, నవంబర్ నెలల్లో జిల్లాలో కురిసే వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ నీటిమట్టం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ దిశగా ఇప్పటికే 14 గ్రామాలకు సంబంధించి రూపొందించిన వాటర్ బడ్జెట్ ప్రణాళికను ప్రజలకు వివరించాలన్నారు. ఇందులో భాగంగా వచ్చేవారం సంబంధిత గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి స్థానికులకు ఆ వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలు ప్రస్తావించిన స్థానిక అవసరాలను ఈ ప్రణాళికలో భాగం చేసి ఆ దిశగా భూగర్భ నీటిమట్టం పెరిగేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పరిమితికి మించి భూగర్భ నీటిని వినియోగించిన 57 గ్రామాలున్న సంబంధిత ఎనిమిది మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలోనూ నీటిమట్టం పెరిగేలా వాటర్ బడ్జెట్ రూపొందించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, మైక్రో ఇరిగేషన్, డ్వామా, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంపై వీడియోల ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కూడా కల్పించాలని ఆమె చెప్పారు. సమావేశంలో భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ విద్యాసాగర్, డిఆర్‌డిఏ పీడీ టి. వసుంధర, ఏపిఎంఐపి పీడీ పివి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి వై.గోపీచంద్, డ్వామా ఏపీడీ వండర్ మాన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ కె.మురళీధర్ రావు, ఇరిగేషన్ అధికారులు, రిలయన్స్, సార్డ్స్, ఎఫర్ట్స్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వరద భాధితులను స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలి

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వరద బాధితులకు మీ వంతు సహకారం అందించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కోరారు. అసిస్ట్ (బిల్డింగ్ రూరల్ ఇండియా) సంస్థ ప్రతినిధులు గురువారం కలెక్టరేట్ కు చేరుకుని కలెక్టర్ తో చర్చించారు. వరద విపత్తులో నష్టపోయిన కుటుంబాలకు సహాయం చేయడానికి ముం దుకు రావడం శుభ పరిణామమని కలెక్టర్ చెప్పారు. 38 సంవత్సరాలకుపైగా బాపట్ల జిల్లాలో వివిధ రకాల సమాజ అభివృద్ధి కార్యక్రమాలను సంస్థ నిర్వహిస్తోందని సంస్థ అసోసియేట్ ప్రెసిడెంట్ జాస్తి హరీష్ తెలిపారు. రాష్ట్రంలోని 75,000 కుటుంబాల వరద బాధితులకు సహాయ కిట్‌లను అందించాలని ఫీడింగ్ ఇండియాను అభ్యర్థిం చామన్నారు. బాపట్ల జిల్లాలో నష్టపోయిన వారి కుటుంబాల వివరాలతో సిఫార్సు లేఖను పంపాలన్నారు. 25,000 కిట్‌లను జిల్లాలో అందిస్తూ ప్రారంభించడానికి అనుమతివ్వాలని కోరారు. రిలీఫ్ కిట్‌లో పొడి రేషన్ బియ్యం, ఎర్ర పప్పు, వంట నూనె మరియు ఇతర వస్తువులు ఉంటాయన్నారు. ఇప్పటికే వివిధ ప్రాజెక్ట్‌లలో పిల్లలకు ఆహారం అందించడం కోసం ఫీడింగ్ ఇండియా, జుమోటో గివ్ బ్యాక్ భాగస్వామ్యంతో పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

'స్వచ్ఛ ఆంధ్ర' కోసం

చిత్తశుద్ధితో పనిచేయాలి

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వచ్ఛ భారత్ దివాస్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఏపీ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర రాజధాని నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి తెలిపారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు చేపట్టే కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తతమైన ప్రచారం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో పారిశుధ్య కార్యక్రమాలు వేగంగా నిర్వహించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసుకోవాలని సూచించారు. చెత్త నుంచి సంపద సష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, చెత్త నిల్వ లేకుండా చూడాలన్నారు. బాగా పని చేస్తున్న కార్మికులను గుర్తించి అక్టోబర్ రెండో తేదీన అవార్డులు ప్రదానం చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ దివాస్ లో భాగంగా స్వచ్ఛత మైన్ జన్ భాగీదారి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని సూచించారు. సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం తరపున పనిచేసేందుకు

ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు అవసరం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వం తరపున పని చేసేందుకు ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు అత్యవసరంగా కావాలని జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారులు కోరారు. విజయవాడలో ఇటీవల సంభవించిన వరదల దష్ట్యా, ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యల సహాయం కోసం ప్రభుత్వం తరపున పనిచేయడానికి అత్యంత నైపుణ్యం కలిగిన ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లను తీసుకుంటున్నారు. నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్, కృష్ణా జిల్లా వారి ఆధ్వర్యంలో రోజుకు కనీసం 1000 రూపాయలు జీతం, వాటికి అదనంగా ఆ రోజు అభ్యర్థి నిర్వహించిన పనికి ధరల పట్టిక అనుసరించి చెల్లింపు చేయబడుతుందన్నారు. అభ్యర్థులు సొంత టూల్ కిట్ కలిగి ఉండా లన్నారు. ఆధార్, పాన్ కార్డ్‌తో పాటు స్కిల్ సర్టిఫికెట్, లేబర్ సర్టిఫికెట్, ఇ-శ్రమ్ కార్డుల్లో ఏదో ఒకటి ఉండాలని పేర్కొ న్నారు. ఆసక్తి ఉన్న వారు కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో నైపుణ్యాభివద్ధి సంస్థ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

